క్లుప్తంగా

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ విజ్ఞాన్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. చదువుతోనే ఉన్నత భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, టీయూఎఫ్‌యూడీసీ చైర్మన్ చల్ల నర్సింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నందిహిల్స్ ఫేజ్-1 కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి నంది హిల్స్ ఫేజ్–1 నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీవాసుల సమక్షంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం.దుర్గయ్య, అధ్యక్షుడిగా అర్థం శ్రీనివాస్‌గుప్తా, కార్యదర్శిగా బట్టు శేఖర్, కోశాధికారిగా డి.శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులుగా కే.వెంకటయ్య, కే.మహేందర్, సంయుక్త కార్యదర్శులుగా ఏ.స్వాతిరెడ్డి, జి.లక్ష్మణ్, సలహాదారులుగా కే.జగన్‌మోహన్‌రావు, జే.బాల్‌రాజు, కే.శంకర్, కార్యనిర్వాహక సభ్యులుగా వీ.శ్రీనివాస్, జే.కిషోర్, కే.శ్రవణ్, వి.సురేశ్ ఎన్నికయ్యారు. ఈ కమిటీ 2027 వరకు కొనసాగుతుందని సభ్యులు తెలిపారు.


కాంగ్రెస్ మీర్‌పేట ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్



కేఎల్లార్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న మాదరి శ్రీనివాస్

మీర్‌పేట: కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అనురాగ్‌నగర్ కాలనీకి చెందిన మాదరి శ్రీనివాస్‌ను నియమిస్తూ నియోజకవర్గ అధ్యక్షుడు ఖ్యారగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ ఆదివారం నియామకపత్రం అందుకున్నారు. కార్పొరేషన్‌లో ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



గుర్రంగూడలో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్‌పేట్: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ గుర్రంగూడలో గడ్డం ఎన్‌క్లేవ్-1లో సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, నాయకులు ముత్యాల కృష్ణ, మాజీ కౌన్సిలర్ గుర్రం సాయికిరణ్‌రెడ్డి, అశోక్, నాయకులు, కాలనీవాసులు, మహిళలు ఉన్నారు.

జగన్‌కు అండగా ఉంటాం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నాయకులు ముచ్చింతల జగన్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గుండెపోటుతో చికిత్స పొందుతున్న జగన్‌ను ఆదివారం ఆమె పరామర్శించి మాట్లాడారు. చిన్న వయసులోనే గుండె పోటు రావడం బాధాకరమని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట అరవింద్ శర్మ, సాజిద్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్ ఉన్నారు.

ఔట్ సోర్స్ కింగ్

- శంషాబాద్ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆధిపత్యం
- 'కీలక విభాగాల్లో వారే మొక్కుబడిగా ప్రభుత్వ ఉద్యోగులు



శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆధిపత్యానికి అదుపు లేకుండా పోతోంది. వీరి కారణంగా మున్సిపాలిటీకి చెడ్డ పేరొచ్చినా ఉన్నతాధికారులకు పట్టడం లేదు. ఏళ్ల తరబడి తిష్ట వేస్తున్న వారిపై ప్రక్షాళనకు అడుగులు వేసిన దాఖలాలు లేవు. వీరి పెత్తనం ఎవరి ప్రయోజనం కోసం అన్నది ఇప్పుడు మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది. వీరి ముందు సర్కారు ఉద్యోగులు కీలు బొమ్మలుగా మారుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హోర్డింగ్‌లపై దందా

పంచాయతీ కాలం నుంచి మున్సిపాలిటీగా మారి ఆరేళ్లు గడుస్తున్నా ఓ ఉద్యోగి కీలకమైన వినోద పన్ను రాబట్టే హోర్డింగ్ విభాగంలోనే విధులు నిర్వహిస్తున్నారు. పట్టణంలో అధికారికంగా 140 హోర్డింగులుంటే అందులో సుమారు నలభై వరకు అనుమతులు లేకుండానే ఉంటాయి. వీటి లెక్కలన్ని సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పర్యవేక్షణలోనే ఉన్నాయి. అధికారులు మారుతున్నా ఆయన తప్ప మరొకరు లేన్నట్లుగా ఈ లెక్కలన్ని అతడికే అంకితం చేయడం వెనక ఏమైనా మతలబు ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైడ్రా అధికారులు అక్రమ హోర్డింగులను గుర్తించి వెల్లడించే దాకా మున్సిపాలిటీ అధికారులు ఇక్కడున్న అక్రమ హోర్డింగులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం.

అక్రమ నిర్మాణాలు

మున్సిపాలిటీలోని కీలకమైన టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులున్నా వీరి విధులు కూడా నామ మాత్రంగానే ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఇక్కడ కూడా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిదే కీలక పాత్ర ఉండడంపై అనేక విమర్శలుయి. దీంతో పాటు శానిటేషన్, రెవెన్యూ, ఇంజినీరింగ్ ఇలా అన్ని విభాగాల్లో వీరు ఆడిందే ఆటపాడిందే పాటగా మారుతోందనే ఆరోపణలున్నాయి. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల తీరుపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, పటణాభివృద్ధి శాఖ అధికారులకు సైతం ఫిర్యాదులు అందాయి. ఇటీవల గ్రూప్ ఫలితాల అనంతరం ఉద్యోగ నియామకాలు పొందిన ఏడుగురు ఉద్యోగులు మున్సిపాలిటీ కార్యాలయంలో రిపోర్టు చేశారు. వీరితో పాటు ఇప్పటికే వీఆర్‌ఏ, వీఆర్‌వోల నుంచి బదిలీపై వచ్చిన ఉద్యోగులు కూడా మున్సిపాలిటీ ఉన్నారు. అయినా వీరెవరికి కూడా ఇంత వరకు కచ్చితమైన బాధ్యతలు అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. వివిధ విభాగాల్లో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల స్థానంలో వీరికి పూర్తి బాధ్యతలు అప్పగించాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

త్వరలోనే మార్పులు ఉంటాయి

ఇటీవలే ప్రభుత్వం నుంచి మరో ఏడుగురు ఉద్యోగులు నియామకమయ్యారు.వారితో పాటు ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరిని ఆయా విభాగాల్లో విధులు అప్పగిస్తాం. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం కావడంతో మరో నెల తర్వాత కచ్చితంగా మార్పులు చేర్పులు చేస్తాం. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పనితీరునూ పర్యవేక్షిస్తాం.

– బి. సుమన్‌రావు, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్

ఘనంగా గరిగుట్ట పెద్దమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, నాయకులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మాదన్నగూడలోని గరిగుట్ట పెద్దమ్మ ఆలయం ఆదివారం భక్త జనసంద్రంగా మారింది. అమ్మవారి కల్యాణ మహోత్సవం(జాతర)లో భాగంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు పుట్ట బంగారం, మధ్యాహ్నం 1.30 గంటలకు అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలను ధర్మకర్త విఠల్‌బాబా పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాల నడుమ మహిళలు సంప్రదాయ వస్త్రాధారణతో బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం 4 గంటలకు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సమ్మక్క, సారక్కల దిమ్మెల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, జల్‌పల్లి మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, గ్రామ నాయకులు షేక్ జహంగీరుద్దీన్, కెంచె లక్ష్మీనారాయణ, యంజాల అర్జున్, పల్లపు శంకర్, నవీన్‌గౌడ్, మన్న రవికుమార్ పాల్గొన్నారు.



దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

కందుకూరు: మండల పరిధిలోని గూడూరులో కొలువైన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6వ తేదీ నుంచి ఆలయంలో తిరుపతికి చెందిన ప్రధాన ఆచార్యుడు శ్రీదీవి బాలాజీ రంగాచార్యుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం యాగశాల కైంకర్యములు, తిరుచ్చి వాహన సేవ, సాయంత్రం వసంతోత్సవము, ఊంజల్‌సేవ తదితర పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీగోదాదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను పల్లకీపై గ్రామంలో ప్రత్యేకంగా ఊరేగించారు. కాగా ప్రతి రోజు రాత్రి భక్తులకు ప్రవచనకర్తలు ప్రవచనాలు చేస్తున్నారు. సోమవారంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు మురళీధర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, శ్రీహరి, ఎస్.ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, డి.యాదగిరి, భీమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వేణుగోపాల్, రఘునందన్, కుమార్, రామకృష్ణ, పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న నాయకులు

మీర్‌పేట: మీర్‌పేట బీజేపీ అధ్యక్షుడు పసునూరి భిక్షపతిచారి ఆధ్వర్యంలో ఆదివారం మాజీ వార్డు సభ్యురాలు అర్పితతో పాటు పలువురు మహిళలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సిర్లాహిల్స్‌లోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి పార్టీలొ చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత, మహిళలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఢిల్లీ ఫలితాలే రానున్న రోజుల్లో తెలంగాణలోనూ పునరావృతం అవుతాయని, తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో అలిశెట్టి కల్పన, పున్న గాయత్రి, యెల్లంకి రేణుక, నడికుడి వర్షిత, కాంచనపల్లి మాధురి, పల్లవి లక్ష్మీలు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, భీంరాజ్, నాయకులు హరిత, కాసోజు రాధాకృష్ణ, కే.శ్యాంసుందర్, కార్తీక్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామ సమీపంలో నిర్మించిన మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీశ్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మాజీ సర్పంచ్‌లు మంగలి మంగారాములు, సంధ్యాశ్రీశైలం, రాజేందర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

మొయినాబాద్: యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని మేడిపల్లి మాజీ ఎంపీటీసీ కె.వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లిలో మాజీ ఎంపీటీసీ, గ్రామస్తులు సురేందర్, జంగయ్యల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో శ్రీకాంత్ జట్టు విజయం సాధించగా, రాజు జట్టు రెండో స్థానంలో నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పి.మల్లేశ్, నాయకులు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ వెంకటేశ్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ కమలానగర్, నేతాజీనగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు. 11కేవీ వీ–గార్డ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఎల్‌బీనగర్: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వనస్థలిక్రాంతి అండ్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి హెల్త్ కేర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం చైర్మన్ లయన్ పాండురంగారెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరిరావు, మర్మరాజు, శ్యాంప్రసాద్, లక్ష్మీమూర్తి, వాసుదేవరావు, సాధుకృష్ణ, కిశోర్, బాలరాజు, భీమ్‌రావు, సంధ్యారాణి, డాక్టర్ తేజస్వినిరెడ్డి పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల ఉపాధికి ఆటంకం కలిగించొద్దు



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

వనస్థలిపురం: వనస్థలిపురం రైతుబజారు వద్ద చిరు వ్యాపారుల ఉపాధికి ఆటంకం కలిగించొద్దని సీఐటీయూ నాయకులు పరిసర కాలనీల సంక్షేమ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనస్థలిపురం రైతుబజార్ వద్ద సీఐటీయూ నాయకులు చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా చిరు వ్యాపారులు రైతుబజారు కూడలి వద్ద పూలు, పండ్లు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నారని ట్రాఫిక్ ఇబ్బందుల పేరుతో పరిసర కాలనీల ప్రజలు ఫిర్యాదు చేయడంతో జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ అధికారులు తోపుడు బండ్లు, షెడ్లను తొలగించడంతో 130 కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయన్నారు. మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ చొరవతో అధికారులు తోపుడు బండ్లు పెట్టుకోవడానికి అవకాశం ఇచ్చారని, కానీ మళ్లీ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు చిరు వ్యాపారాలను అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వ్యాపారాలు కొనసాగేలా ఎమ్మెల్యే, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్లయ్య, భారతమ్మ, చిన్న శ్రీను, కోటేశ్వరరావు, జయమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు సదానందం



పోల్కం బాలయ్యకు నియామకపత్రం అందజేస్తున్న సదానందం

మహేశ్వరం: కురుమలు విద్య, రాజకీయం, ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు సదానందం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీరప్ప ఆలయంలో మండల కురుమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి, మండల నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే సమాజం గుర్తిస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా కురుమలు ఒకరినొకరూ సహకరించుకోవాలని ఆయన సూచించారు. కురుమలు ఐక్యమత్యంతో ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి కురుమ కృషి చేయాలన్నారు. ఈ మేరకు మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ పోల్కం బాలయ్య కురుమ, ఉపాధ్యక్షులుగా గుత్తి పాండు, ఎర్ర యాదయ్య, కుండె యాదయ్య, చిట్టి రఘుపతి, బండ చంద్రశేఖర్, కడల పర్వతాలు, పెంటల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా కడల భాస్కర్, కోశాధికారిగా గుత్తి సురేశ్, సహాయ కార్యదర్శులుగా కుండె కృష్ణ, గుత్తి రాజు, సలహాదారులుగా కుండె వెంకటేశ్, పెంటల రాయప్ప, కుండె కుమార్, పిప్పల ముత్యం, మిద్దింటి బాల్‌రాజ్, దయ్యాల శ్రీను, పోల్కం కిష్టయ్య, ఆశనగారి బాలయ్య, మల్గ బాల్‌రాజ్, సంభ మల్లేశ్, పోల్కం చంద్రయ్య, బండ రమేశ్, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, సురేశ్, పాండు, శేఖర్, గణేశ్, శేఖర్, సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. నూతన అధ్యక్షుడు పోల్కం బాలయ్య, కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు బాలయ్య తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలను అప్పగించిన మండల కురుమ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం మండల మాజీ అధ్యక్షుడు పెంటల రాయప్ప పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

శంకర్‌పల్లి: రాష్ట్రంలోని ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలపై పీఆర్టీయూటీఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు మాణిక్యం అన్నారు. పీఆర్టీయూటీఎస్ 54వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం శంకర్‌పల్లిలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంలో వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. 54 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో పీఆర్టీయూటీఎస్ ఎన్నో ఘనతలను సాధించిందని గుర్తుచేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన 5 డీఏలను, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్స్, సీపీఎస్ రద్దు, నూతన పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. దీనిపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలను కలిసి, సమస్యలను విన్నవించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు, ఆరీఫ్ పాషా, సి.రాములు, అశ్రఫ్‌ఖాన్, కె.రాములు, బలరాం, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

'ఢిల్లీ ప్రజల తీర్పుతో బీజేపీలో జోష్'

చేవెళ్ల: ఢిల్లీలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయ ఢంకా మోగించడంతో కార్యకర్తల్లో జోష్ పెరిగిందని ఆ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో 26 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వం కొలువుదీరడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఆప్ ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు, కుంభకోణాల కారణంగానే ఢిల్లీ ప్రజలు వారిని తిరస్కరించారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల: భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భూ పోరాట కేంద్రం సీపీఐ ఫేజ్–2లో భవన నిర్మాణ కార్మికుల మూడో మహాసభలను బీటీసీ మండల అధ్యక్షుడు రాంచందర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా.. రామస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించి, రూ.5కే భోజనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ కార్మికులందరూ ఖచ్చితంగా లేబర్ కార్డులను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శ్రీను, ఉపాధ్యక్షులుగా యాదగిరి, బాబు, హన్మంతు, ప్రధాన కార్యదర్శిగా రాంచందర్ ఎన్నికయ్యారు. బీటీసీ సంక్షేమం కోసం సభ్యులు నిరంతరం కృషి చేయాలని రామస్వామి కోరారు. కార్యక్రమంలో బీటీసీ జిల్లా కార్యదర్శి మల్లేశ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు సత్తిరెడ్డి, శ్రీను, మంజుల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామస్వామి